భారీగా నామినేషన్ల దాఖలు

నల్లగొండ: నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గానికి 7వ రోజు గురువారం 15 మంది అభ్యర్థులు 18 సెట్ల నామినేషన్లు సమర్పించారు. ఏకాదశి మంచిరోజు కావడంతో అధికార బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి, ఆలిండియా ఫార్వర్డు బ్లాక్ పార్టీ అభ్యర్థి పిల్లి రామరాజుయాదవ్ నామినేషన్లు సమర్పించారు. కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీపీఎం అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి తరపున మరో సెట్ నామినేషన్ పత్రాలను ఆయా పార్టీ నాయకులు సమర్పించారు. బీజేపీ అభ్యర్థిగా మాదగాని శ్రీనివాస్‌గౌడ్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున కోటి నూనె, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా గుంటోజు వెంకటాచారి, సయ్యద్ అఫ్రోజ్, గూడపూరి సంజీవ, మహ్మద్ నజీర్, జంజిరాల రాములు, ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా పుల్లెంల శంకరయ్య, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ తరపున తాటి సంతోష, భారత చైతన్య యువజన పార్టీ తరపున పగడాల భిక్షపతి నామినేషన్ పత్రాలు సమర్పించారు. బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి ఉదయం ఆయన సొంత గ్రామం ఉరుమడ్లలోని ఆలయంలో పూజలు చేసిన అనంతరం నల్లగొండలోని వీటీకాలనీలో గల వేంకటేశ్వర స్వామి ఆలయం, పానగల్ ఛాయా సోమేశ్వర ఆలయంలో బీఫాంలు ఉంచి పూజలు చేశారు. అనంతరం ర్యాలీగా వచ్చి ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి రవికి అందజేశారు. ఈ నెల 20న నల్లగొండలో సీఎం కేసీఆర్ ఎన్నికల బహిరంగ సభ ఉన్నందున ఎలాంటి హంగు ఆర్భాటాలు లేకుండా నామినేషన్ పత్రాలు సమర్పించారు. దేవరకొండ రోడ్డులోని మరియరాణి చర్చి, హైదరాబాద్ రోడ్డులోని మసీదుల్లో కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రార్థనలు చేశారు. మత పెద్దలు ఆయనను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ అభివృద్ధి కోసం తనకు మళ్లీ ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కరోనా సమయంలో పట్టించుకోని నేతలు ఇప్పుడు వచ్చి కల్లబొల్లి మాటలు చెబుతున్నారని అన్నారు. రూ.1300 కోట్లతో నల్లగొండలో జరుగుతున్న అభివృద్ధి పనులు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఈ పూజా కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్‌యాదవ్, ఫరీదుద్దీన్, అభిమన్యు శ్రీనివాస్, ఆలకుంట్ల మోహన్‌బాబు, ఎడ్ల శ్రీను, గోగుల శ్రీను, శరణ్యారెడ్డి, కరీంపాష, ఆలకుంట్ల నాగరత్నంరాజు తదితరులు పాల్గొన్నారు. నామినేషన్ పత్రాలు సమర్పించే సమయంలో భూపాల్‌రెడ్డి వెంట బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, ఎంఐఎం అధ్యక్షుడు ఖలీం, తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ తండు సైదులుగౌడ్‌లు ఉన్నారు.

అట్టహాసంగా రామరాజు నామినేషన్..

ఫార్వర్డు బ్లాక్ పార్టీ అభ్యర్థి పిల్లి రామరాజుయాదవ్ అట్టహాసంగా నామినేషన్ వేసే కార్యక్రమం నిర్వహించారు. నల్లగొండ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి భారీగా అభిమానులు తరలివచ్చారు. ర్యాలీగా వచ్చి ఆయన నామినేషన్ పత్రాలను ఆర్డీఓ కార్యాలయంలో సమర్పించారు.

స్వతంత్ర అభ్యర్థిగా మహ్మద్ నజీర్ నామినేషన్

రామగిరి(నల్లగొండ): యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ సంస్థ తరపున నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మహ్మద్ నజీర్ గురువారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి రవికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ తాజుద్దీన్, రాష్ట్ర కార్యదర్శి షేక్ చాంద్‌పాషా, జావిద్ అలీ, షేక్ సద్దాం తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్‌లో ఏడు నామినేషన్లు దాఖలు

నకిరేకల్ : నకిరేకల్ ఆర్‌ఓ కార్యాలయంలో గురువారం ఏడు నామినేషన్లు దాఖలయ్యాయి. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం, ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థి యాతాకుల వెంకన్న, ఇండిపెండెంట్లుగా కొమ్ము శోభారాణి, పెరిక వెంకటేశ్వర్లు, కదిరి కిరణ్‌కుమార్, పనికేరా లోకేష్ తమ నామినేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి పాటిల్ హేమంత్ కేశవ్‌కు అందజేశారు.

మునుగోడులో 15 మంది 20 నామినేషన్లు

చండూరు : ఈ నెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణలో భాగంగా గురువారం 15 మంది అభ్యర్థులు 20 సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేసినట్లు మునుగోడు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్.దామోదర్ రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరపున కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, బీజేపీ తరపున చలమల్ల కృష్ణారెడ్డి, సీపీఎం తరపున దోనూరి నర్సిరెడ్డి, డీఎస్పీ తరపున ఏర్పుల గాలయ్య తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా మర్రి రామస్వామి, జింకల కృష్ణ(2), వంగాల వెంకట్‌రెడ్డి, నూనె కోటి, సిలువేరు మల్లయ్య, లింగాల శ్రీనివాస్, రాపోలు సత్యనారాయణ, పల్లెటి వినోద్ కుమార్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఇప్పటికే నామినేషన్లను దాఖలు చేసిన నర్రి స్వామి(2), బుషిపాక వెంకటయ్య రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. ఇప్పటివరకు 35 మంది అభ్యర్థులు 48 నామినేషన్లు సమర్పించినట్లు ఆర్‌ఓ దామోదర్‌రావు తెలిపారు.


చండూరులో ఆర్‌ఓకు నామినేషన్ అందజేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



నల్లగొండలో నామినేషన్ దాఖలు చేస్తున్న ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి రామరాజుయాదవ్



మహ్మద్ నజీర్


నూనె కోటి


నామినేషన్ వేసిన అనంతరం మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి

క్లుప్తంగా

మద్యం, డబ్బులకు ఓటును అమ్ముకోవద్దు


ఓటుపై అవగాహన కల్పిస్తున్న చొల్లేటి ప్రభాకర్

నల్లగొండ టౌన్ : మద్యం, డబ్బులకు లొంగి ఓటును అమ్ముకోవద్దని నల్లగొండ నియోజకవర్గ స్వంతంత్ర అభ్యర్థి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ కోరారు. గురువారం స్థానిక బస్టాండ్ వద్ద ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

కుట్టుమిషన్ల పంపిణీ


కుట్టుమిషన్లు అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నల్లగొండ టౌన్ : చిలుకల గోవర్దన్ రెండో వర్ధంతి సందర్భంగా గురువారం నల్లగొండ పట్టణంలోని 20 మంది పేద మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిని భీమయ్య, కోడె సతీష్‌కుమార్, కేఎస్ ప్రసాద్, గట్టుపల్లి అశోక్‌రెడ్డి, లింగయ్య, ఎల్వీ కుమార్, మందడి నర్సిరెడ్డి, సత్యనారాయణ, చిలుకల పాండురంగారావు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి


తిప్పర్తిలో అవగాహన కల్పిస్తున్న ఎలక్షన్ వాచ్ కమిటీ సభ్యులు

రామగిరి(నల్లగొండ): రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎలక్షన్ వాచ్ కమిటీ సభ్యుడు బొమ్మరబోయిన కేశవులు అన్నారు. గురువారం తిప్పర్తిలో ఓటర్ల అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అబేదా బేగం, ఆర్ఐ నరహరి, ఏఎస్ఐ రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

రేడియాలజిస్టులకు సన్మానం

నల్లగొండ టౌన్ : ఇంటర్నేషనల్ రేడియాలజిస్టు డే సందర్భంగా గురువారం నీలగిరి ఐఎంఏ ఆధ్వర్యంలో రేడియాలజిస్టు డాక్టర్లు పీవీఎస్ మూర్తి, అపర్ణ, ప్రశాంత్, హరిప్రసాద్, కీర్తి, హేమలతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పుల్లారావు , ఏఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ అనితారాణి, డాక్టర్లు వసంతకుమారి, సుచరిత, ఇమ్మానుయేల్, సుధాకర్, దైవాదీనం, హరినాథ్, రాజేశ్వరి, విశ్వజ్యోతి, కీర్తి, రవిప్రకాష్, హుసేన్‌రెడ్డి, రజిత, ఫణికుమార్, రితేష్, ప్రత్యూష, నితీషా తదితరులు పాల్గొన్నారు.

సువార్త కూడికలో పాల్గొన్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



సువార్త కార్యక్రమంలో పాల్గొన్న కోమటిరెడ్డి

నల్లగొండ : జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో గురువారం రాత్రి సువార్త కూడిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్రైస్తవులు భారీగా హాజరై ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొని పాస్టర్ల ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ క్రైస్తవులకు అండగా ఉంటుందని తెలిపారు. మరోసారి తనకు సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ చైర్మన్ రేఖల భద్రాద్రి, పాస్టర్లు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

మర్రిగూడ : మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించతలపెట్టిన సర్వసభ్య సమావేశం కోరం లేని కారణంగా వాయిదా పడింది. తిరిగి శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు సూపరింటెండెంట్ సయ్యద్ యాకుబ్‌అలీ తెలిపారు. చండూరులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి నామినేషన్ వేస్తున్న సందర్భంగా ప్రజాప్రతినిధులు సమావేశానికి హాజరు కాలేదు. ఎంపీపీ మోహన్‌రెడ్డి హాజరై కోరం లేనందున సమావేశాన్ని వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, ఎంపీఓ మహమ్మద్ యూసుఫ్, బీట్ ఆఫీసర్ లావణ్య, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం


దిష్టిబొమ్మను దహనం చేస్తుండగా ఆపే ప్రయత్నం చేస్తున్న పోలీసులు

నల్లగొండ : సీఎం కేసీఆర్ మోసపూరిత హామీలతో ప్రజలను, దళిత బంధు పేరుతో దళితులను మోసం చేస్తున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఎన్జీ కళాశాల ఎదుట సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. సీఎం కేసీఆర్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దిష్టిబొమ్మను దహనం చేస్తుండగా వారిని పోలీసులు అడ్డుకునే యత్నం చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి, నల్లగొండ పార్లమెంట్ మీడియా కో–ఆర్డినేటర్ గౌతమ్ సేథ్, కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, మందడి శ్రీనివాసరెడ్డి, నంద్యాల వీర బ్రహ్మానందరెడ్డి, పాండు, జూలకంటి సైదిరెడ్డి, గాలి నాగరాజు, మామిడి కార్తీక్, రాకేష్, శేఖర్ రెడ్డి, పాదం అనిల్, శేఖర్, జహంగీర్ బాబా సిద్ధు, నందిని, శ్రీకాంత్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

నాంపల్లి : మండలంలోని వడ్డెపల్లి గ్రామంలో వెంకటయ్యకు చెందిన బెల్ట్ దుకాణంలో 8 లీటర్ల మద్యం పట్టుకున్నట్లు ఎస్ఐ లచ్చిరెడ్డి గురువారం తెలిపారు. మద్యం సీజ్ చేసి కేసు నమోదు చేశామని ఎస్ఐ పేర్కొన్నారు.

ఇద్దరూ కాంట్రాక్టర్లే తస్మాత్ జాగ్రత్త

- మునుగోడు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చండూరు : 'మునుగోడు అసెంబ్లీ బరిలో ఆ ఇద్దరూ (కాంగ్రెస్, బీజేపీ) కాంట్రాక్టర్లే.. జాగ్రత్త, డబ్బు సంచులతో వస్తున్నారు మోసపోకండి' అని మునుగోడు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం నామినేషన్ వేసేందుకు చండూరుకు వచ్చిన సందర్భంగా స్థానిక సెంటర్‌లో ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడారు. వారికేమో కాంట్రాక్టులు కావాలి.. నాకేమో ప్రజలతో కాంటాక్టులు కావాలన్నారు. మరోసారి నౌకరి ఇప్పిస్తే ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తానని అన్నారు. నారాయణపురం మండలాన్ని హెచ్ఎండీఏ పరిధిలో కలుపుతానన్నారు. మర్రిగూడంలో ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటు చేస్తానన్నారు. ఒట్టేసి చెబుతున్నా..అమ్మ నాన్న సాక్షిగా చెబుతున్నా చెప్పిన ప్రతి పని చేస్తానన్నారు.

కదిలిన గులాబీ దండు..

కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి మునుగోడు నియోజకవర్గం నుంచి ప్రజలు, పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చారు. బంగారిగడ్డ నుంచి చండూరు వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, కోలాటాలు, మహిళల నృత్యాలతో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యుడు రాపోలు ఆనంద్ భాస్కర్, కల్లుగీత కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పల్లె రవికుమార్, జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, పెద్దింటి బుచ్చిరెడ్డి, మునగాల నారాయణరావు, మధుసూదన్‌రావు, అనిల్ రావు, అన్నెపర్తి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ పత్రాలకు పూజలు

చండూరు : మునుగోడు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ బీఆర్ఎస్ నాయకులు తుమ్మలపల్లి రామలింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం నామినేషన్ పత్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మరిపోయిన వెంకన్న, మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు ఉజ్జిని అనిల్‌రావు, ఎత్తపు మధుసూదన్ రావు, అన్నపర్తి శేఖర్, బరిగల లింగయ్య, కురపాటి సుదర్శన్, దోలే నర్సాజి తదితరులు ఉన్నారు.

కోమటిరెడ్డి, కంచర్లను తరిమికొట్టాలి

- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి పిల్లి రామరాజుయాదవ్

నల్లగొండ టూటౌన్ : పక్క నియోజకవర్గం నుంచి వచ్చి నల్లగొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకుండా మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతున్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని, కంచర్ల భూపాల్‌రెడ్డిని ఇక్కడి నుంచి తరిమికొట్టాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి పిల్లి రామరాజు యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం నామినేసిన సందర్భంగా నల్లగొండ పట్టణంలోని అక్కలాయిగూడెం నుంచి ప్రజలతో భారీ ర్యాలీగా పెద్ద గడియారం సెంటర్‌కు వచ్చి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ బిడ్డగా ప్రజల ముందుకు వచ్చిన తనకు సింహం గుర్తుపై ఓటేసి గెలిపించి బహుజన వాదాన్ని గెలిపించాలని కోరారు. నల్లగొండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలంటే స్థానికుడైన తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, పందుల సైదులు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి రాము, షమీరుద్దిన్, పాల్వాయి రవి, కూతురు జానారెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చండూరులో స్వచ్ఛ సర్వేక్షన్

చండూరు : స్వచ్ఛ సర్వేక్షన్ 2.0లో భాగంగా గురువారం చండూరు పురపాలక సంఘం పరిధిలో 'స్వచ్ఛ దీవాళీ–శుభ దీవాళీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు దియా స్టాల్ ఏర్పాటు చేసి, ప్రతిజ్ఞ చేశారు. మున్సిపల్ కమిషనర్ డా. ఎస్. వెంకట మణికరణ్, మేనేజర్ ఆర్.అరుణకుమారి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎమ్.అరవింద్ రెడ్డి, మహిళా సంఘం సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పల్లెపల్లెకు మహనీయుల పొలిటికల్ ఫ్రంట్


పోస్టర్ ఆవిష్కరిస్తున్న మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ సభ్యులు

మర్రిగూడ : మునుగోడు ఎన్నికల్లో బహుజన వాదాన్ని వినిపించేందుకు పల్లెపల్లెకు మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ పనిచేస్తుందని మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ మల్ల యాదయ్య, మునుగోడు ఇన్‌చార్జి జిల్లా వెంకటేష్‌మాదిగ అన్నారు. ఈ నెల 14న చండూరులో జరిగే ఓటు మనదే సీటు మనదే కలిసుంటే రాజ్యాధికారం మనదే సమావేశ వాల్‌పోస్టర్‌ను గురువారం మండల కేంద్రంలో వారు ఆవిష్కరించి మాట్లాడారు. బహుజనులను ఏకం చేస్తూ ప్రధాన పార్టీలకు దీటుగా గ్రామస్థాయి నుంచి బహుజన వాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగిల్ల మారయ్య, నారపాక అంజి, నెల్లికంటి రాఘవేంద్రయాదవ్, సురేష్, రాములు, నరసింహ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక


పార్టీలో చేరిన వారితో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

కనగల్ : పగిడిమర్రి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సుంకిరెడ్డి జితేందర్ రెడ్డి, ఈగల వెంకట్ రెడ్డి, ఆయితగోని నాగరాజు, పగిడిమర్రి శంకర్‌తోపాటు పలువురు ఆ గ్రామ సర్పంచ్ గోలి నర్సిరెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోలి జగాల్ రెడ్డి, సుంకిరెడ్డి రవీందర్ రెడ్డి, నాగబెల్లి సైదులు, చంద్రశేఖర్ రెడ్డి, నరేష్ రెడ్డి, తాందారుపల్లి శ్రీనివాస్, సింగం సత్తయ్య పాల్గొన్నారు.

చెర్వుగట్టులో ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి : ఎన్నికల నామినేషన్ సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు చెర్వుగట్టు గ్రామంలోని శ్రీపార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఉదయం చెర్వుగట్టు ఆలయానికి విచ్చేసి రామలింగేశ్వర స్వామి వద్ద తన నామినేషన్ పత్రాలు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి చిరుమర్తికి సన్మానం చేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపీపీలు సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, జ్యోతి బలరాం, కట్టంగూర్ జెడ్పీటీసీ బలరాం, ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి, సర్పంచ్ మల్ల బాలకృష్ణ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

వేముల వీరేశం పూజలు

కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం గురువారం నకిరేకల్ నుంచి కుటుంబ సభ్యులతో చెర్వుగట్టు ఆలయానికి విచ్చేసి తన నామినేషన్ పత్రాలను రామలింగేశ్వర స్వామి వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి సన్మానం చేసి ఆశీర్వదించారు. శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, మాజీ ఎంపీపీ పబ్బతిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు అల్లుబెల్లి రవీందర్‌రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, ఎంపీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, వడ్డె భూపాల్‌రెడ్డి, నేతగాని కృష్ణ, రేగట్టె నవీన్‌రెడ్డి, పున్నపు రాజు యాదగిరి, శశిధర్‌రెడ్డి, కిట్టు, అచ్చాలు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.


నామినేషన్ పత్రాలతో పూజలో పాల్గొన్న బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య


నామినేషన్ పత్రాలతో పూజలో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం

నకిరేకల్‌లో వేముల వీరేశందే గెలుపు

- మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి


మాట్లాడుతున్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

నకిరేకల్ : నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం గెలుపు ఖాయమని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం నామినేషన్ సందర్భంగా గురువారం నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని మండలాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజలు నకిరేకల్‌కు భారీగా తరలి వచ్చారు. స్థానిక మినీ స్టేడియం నుంచి భారీ ప్రదర్శన, రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు ఓటర్లను ప్రలోభపెట్టినా వీరేశం గెలుపును ఎవ్వరూ ఆపలేరన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభంజనం వీస్తోందన్నారు. 80 నుంచి 90 సీట్లు కాంగ్రెస్ గెలిచి అధికారంలోకి రాబోతుందన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, దుబ్బాక నర్సింహారెడ్డి, దైద రవీందర్, ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, గాజుల సుకన్య, బోళ్ల వెంకట్‌రెడ్డి, పన్నాల రాఘవరెడ్డి, నకిరేకంటి ఏసుపాదం పాల్గొన్నారు.

ఎన్ని కుట్రలు చేసినా నకిరేకల్‌లో గెలుపు నాదే

- నకిరేకల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య

నకిరేకల్ : తనపై ఎవరు ఎన్ని కుట్రలు చేసినా నకిరేకల్‌లో గెలిచేది తానేనని నకిరేకల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్‌లో గురువారం నామినేషన్ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మెయిన్ సెంటర్‌లో ఆయన మాట్లాడుతూ గడిచిన నాలుగున్నరేళ్లలో కోట్లాది రూపాయలు తెచ్చి నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్, దూదిమెట్ల బాలరాజుయాదవ్, మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.


ర్యాలీలో పాల్గొన్న చిరుమర్తి లింగయ్య

బూత్ కమిటీల ఎన్నిక

చిట్యాల: పెద్దకాపర్తి గ్రామంలో డీసీసీ ఉపాధ్యక్షుడు కందిమళ్ల శిశుపాల్‌రెడ్డి, చిట్యాల ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీ గ్రామ బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. 77వ బూత్ కమిటీ కన్వీనర్లుగా ఏదుళ్ళ అజిత్‌రెడ్డి, సాగర్ల నాగరాజు, 78వ బూత్ కమిటీ కన్వీనర్లుగా నూతి వెంకటేశం, ఏర్పుల నర్సింహ, 78వ బూత్ కమిటీ కన్వీనర్లుగా నీలకంఠం నరేష్, ఒర్సు సైదులు ఎన్నికయ్యారు.

వైన్స్ షాపు సీజ్

మర్రిగూడ : మండల కేంద్రంలోని ఓ వైన్స్‌షాపులో అనుమతికి మించిన అధిక మద్యం ఉండడంతో వారం క్రితం తనిఖీ చేసిన నాంపల్లి ఎక్సైజ్ శాఖ అధికారులు బుధవారం రాత్రి వైన్స్ షాపును సీజ్ చేశారు. ఎక్సైజ్ ఎస్ఐ వీరేశం తెలిపిన వివరాలు.. వైన్స్‌షాపులో 150 కాటన్ల బీర్లు(1800 బీర్ సీసాలు) లెక్కకు మించి ఉండడంతో రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ ఆదేశాల మేరకు సీజ్ చేసినట్లు వెల్లడించారు.

ఇరువర్గాల మధ్య వాగ్వాదం

నల్లగొండ : నామినేషన్ కార్యక్రమం సందర్భంగా బీఆర్ఎస్, ఫార్వర్డు బ్లాక్ కార్యకర్తల మధ్య గురువారం రామగిరి సెంటర్‌లో వాగ్వాదం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ అభ్యర్థి భూపాల్‌రెడ్డి నామినేషన్ వేసిన అనంతరం వాహనంలో వెళ్లిపోయారు. బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా వెళుతున్న క్రమంలో ఫార్వర్డు బ్లాక్ కార్యకర్తలు జెండాలు పట్టుకుని బీఆర్ఎస్ పార్టీకి చెందిన గుంపులోకి వెళుతూ డీజే పాటలు పెట్టారు. దీంతో బీఆర్ఎస్ కార్యకర్తలు అభ్యంతరం తెలిపారు. ఈ క్రమంలో ఇరు పార్టీల కార్యకర్తల మధ్య వాగ్వాదం జరిగింది. కేంద్ర పోలీస్ బలగాల వచ్చి ఫార్వర్డు బ్లాక్ పార్టీ వాహనాన్ని వెనక్కు పంపడంతో సమస్య సద్దుమనిగింది.

• విజయం నీదే సార్..


నామినేషన్ వేసేందుకు వెళ్తున్న నల్లగొండ బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డికి తిలకం దిద్దుతున్న బీఆర్ఎస్ నల్లగొండ పట్టణ ఉపాధ్యక్షురాలు యాట జయప్రద – నల్లగొండ

• అధికార పార్టీ నేతలకే ఎంట్రీ


ఆర్‌డీఓ కార్యాలయం సమీపంలో బారికేడ్లు దాటి లోపలికి వచ్చిన బీఆర్ఎస్ నాయకులు


ఆర్‌డీఓ కార్యాలయం రోడ్డు వెంట వెళ్లనివ్వకపోవడంతో వెనుదిరుగుతున్న వాహనదారులు

ఎన్నికల నామినేషన్ సందర్భంగా ఆర్డీఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్ల లోపలికి గురువారం సామాన్య ప్రజలను అనుమతించలేదు. మీడియా ప్రతినిధులను సైతం లోనికి వెళ్లనీయలేదు. కానీ అధికార పార్టీ నేతలను మాత్రం ఎంతమందినైనా లోనికి అనుమతించారు. అందరికీ ఒకే న్యాయం ఉండాలని, కండువా కప్పుకున్న వారినే లోనికి అనుమతిస్తారా అని పోలీసులతో పలువురు వాగ్వాదం చేశారు.
– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నల్లగొండ